


# ఉత్తరాంధ్ర సూర్య
తెలుగు దినపత్రిక
APTEL/25/A4113
9494777678
https://uttarandrasoorya.com





ప్రచురణ : విజయనగరం సోమవారం 05-10-2026 ఎడిటర్ : మునగపాటి సూర్యనారాయణరాజు (ఎం.ఎస్.ఎన్.రాజు) సంపుటి : 1 సంచిక : 255 పేజీలు : 4 వెల : 2.00/-


## విజయనగరం పద్మావతి నగర్‌లో
# అక్రమ నిర్మాణాలు



### టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

**విజయనగరం (ఉత్తరాంధ్ర సూర్య) :** విజయనగరం పద్మావతి నగర్‌లో భవన నిర్మాణ నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్యులకు బిల్డింగ్ ప్లాన్లు, అనుమతులు ఉంటే తప్ప నిర్మా ణాలు సాగనివ్వని అధికారులు, ఇక్కడ మాత్రం అక్రమ గ్రూప్ హౌస్‌లు, అపార్ట్‌మెంట్ నిర్మాణా లను చూసీచూడనట్లు వదిలేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అనుమతించిన పరిమితికి మించి అంతస్తులు నిర్మిస్తూ, రాత్రికి రాత్రే స్లాబులు వేస్తున్నా టౌన్ ప్లానింగ్ విభాగం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. స్థానికంగా నిర్మాణ రంగంలో ఉన్న ఒక మాజీ ప్రజాప్రతినిధి నిబంధనలు గాలికి వదిలేసి నిర్మాణాలు చేపడుతుండటంతో, ఆయననే ఉదాహరణగా చూపి ఇతర బిల్డర్లు కూడా అక్రమ నిర్మాణాలకు తెగబడుతున్నారు. అక్రమ నిర్మాణాలపై మీడియా ద్వారా వార్తలు వెలుగులోకి వచ్చిన సందర్భాల్లోనూ అధికారులు చర్యలు తీసుకోకుండా, సంబంధిత బిల్డర్లకు ముందస్తు సమాచారం అందించి సహకరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పద్మావతి నగర్‌లో జరిగిన నిర్మాణ అనుమతులు, విస్తీర్ణం, అంతస్తుల సంఖ్యపై ఉన్నతాధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యేక తనిఖీ బృందాలను రంగంలోకి దించి, నిబంధనలు ఉల్లంఘించిన బిల్డర్లతో పాటు వారికి సహకరించిన అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ యంత్రాంగాన్ని కోరుతున్నారు.




# రాయలసీమ దాహార్తికి శాశ్వత పరిష్కారం

## రూ.30,156 కోట్లతో 'అమరజీవి జలధార' ప్రారంభం

**కడప (ఉత్తరాంధ్ర సూర్య) :** రాష్ట్రంలో ప్రతీ ఇంటికీ సురక్షిత తాగునీరు అందించడమే ధ్యేయంగా రూ.30,156 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 'జల్ జీవన్ మిషన్ 2.0 – అమరజీవి జలధార' పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఘనంగా ప్రారంభించారు. వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని కొత్తపల్లి గ్రామంలో ఈ బృహత్ ప్రాజెక్టుకు సంబంధించిన పైలాన్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు తాగునీరు అందించే వివిధ పనులకు సంబంధించి 13 శిలాఫలకాలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు ప్రారంభించారు. పైలాన్ ఆవిష్కరణ తరువాయి 2లో..

## రూ.55.74 కోట్లతో
# అరసవల్లి ఆలయ సమగ్ర అభివృద్ధి
### – కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు





**శ్రీకాకుళం (ఉత్తరాంధ్ర సూర్య) :** అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఆలయాన్ని స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద మంజూరైన రూ.55.74 కోట్లతో రానున్న రెండేళ్లలో సమగ్రంగా అభివృద్ధి చేయనున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. సోమవారం అరసవల్లి ఆలయాన్ని దర్శించుకున్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాస్టర్ ప్లాన్ వివరాలు వెల్లడించారు. స్వదేశ్ దర్శన్ 2.0 కింద చేపట్టనున్న అభివృద్ధి పనులు, భక్తులకు కల్పించాల్సిన మౌలిక వసతులపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున వచ్చే భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, కేశఖండన శాలను తరువాయి 2లో..

## ప్రజల తీర్పుతోనే నాయకులమయ్యాం..
# పదవుల కోసం ఎవరి కాళ్లూ మొక్కలేదు



**భీమిలి/విశాఖపట్నం (ఉత్తరాంధ్ర సూర్య) :** విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గంలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, సీనియర్ నేత బొత్స సత్యనారాయణ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. పార్టీ శ్రేణులకు తన కుమార్తె అనూషను పరిచయం చేసేందుకు ఏర్పాటు చేసిన ఈ వేదికపై ఆయన మాట్లాడుతూ తమ కుటుంబ రాజకీయ ప్రయాణాన్ని, విలువలను గుర్తుచేసుకున్నారు. తమ కుటుంబం ఎప్పుడూ స్వార్థ రాజకీయాలకు , పదవుల కోసం దేవుళ్లాడే పరిస్థితికి దిగజారలేదని బొత్స స్పష్టం చేశారు. "మా రాజకీయ ప్రయాణంలో ఏనాడూ నామినేటెడ్ పదవులను ఆశించలేదు, తీసుకోలేదు. పదవుల కోసం ఎవరినీ బ్రతిమాలడం, ఒత్తిడులు తీసుకురావడం మాకు అలవాటు కాదు. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి, ప్రజల తీర్పుతోనే నాయకులుగా ఎదిగాం తప్ప, ఏ రోజూ ఎవరి కాళ్లూ మొక్కి పదవులు పొందలేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాబలమే తమ కుటుంబానికి ఆస్తి అని, ప్రజల ఆశీస్సులతోనే రాజకీయాల్లో నిలబడ్డామని బొత్స తెలిపారు. తన కుమార్తె అనూష కూడా ప్రజా సేవ వైపు అడుగులు వేస్తోందని, ఆమెకు భీమిలి నియోజకవర్గ ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి 'సిరిమాను' చెట్టుకు
# వైభవంగా పూజలు

**12న విజయనగరానికి తరలింపు**



**విజయనగరం (ఉత్తరాంధ్ర సూర్య) :** ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం విజయనగరం పైడిమాంబ అమ్మవారి వార్షిక సిరిమానోత్సవంలో భాగంగా గుర్తించిన సిరిమాను చెట్టుకు సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. జొన్నవలస గ్రామంలోని బూర్లె శ్రీనివాసు, రవిలకు చెందిన కళ్లాల్లో గుర్తించిన చింతచెట్లకు దేవదాయ శాఖ అధికారులు, ఆలయ పూజారులు పసుపు, కుంకుమలతో ప్రత్యేక అభిషేకాలు చేసి, బొట్టు పెట్టే తంతును భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఉదయం 9:30 గంటలకు వేద పండితుడు తేజోమూర్తుల అచ్యుత నాగేంద్రశర్మ మంత్రోచ్చారణల నడుమ, దేవదాయశాఖ సహాయ కమిషనర్ కె.శిరీష ఆధ్వర్యంలో ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు పూజా కార్యక్రమాలు జరిపారు. పసుపుతో అమ్మవారి తరువాయి 2లో..

# గ్రామసభల్లో రూ.100 రుసుముతోనే భూముల వారసత్వ హక్కుల రిజిస్ట్రేషన్




### – కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి

**పార్వతీపురం (ఉత్తరాంధ్ర సూర్య) :** రైతులు, భూ యజమానులకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్.వైశాలితో కలిసి రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమగ్ర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ యజమానులు మరణించిన తర్వాత వారి వారసులకు హక్కుల బదిలీ (సక్సెస్) ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామంలో మరణించిన పట్టాదారుల వివరాలను నమోదు చేసి, ప్రత్యేక గ్రామసభల ద్వారా కేవలం రూ.100 స్వల్ప రుసుముతోనే ఈ రిజిస్ట్రేషన్ పూర్తియ్యేలా చూడా లని సూచించారు. రెవెన్యూ శాఖలో జవాబుదారీతనం పెంచేందుకు 'ఈ-ఆఫీస్' విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు భూ వివాదాల పరిష్కారానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానాన్ని వినియోగి స్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీనిపై రెవెన్యూ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు ముగించిన వెంటనే 'టూర్ నోట్స్', ఫొటోలతో కూడిన తరువాయి 2లో..

## స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి: సజ్జల రామకృష్ణారెడ్డి

**తాడేపల్లి (ఉత్తరాంధ్ర సూర్య) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు పూర్తిస్థాయిలో సమాయత్తం కావాలని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు వీలుగా పార్టీ యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. సోమవారం పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లపై స్పష్టత వచ్చేవరకు వేచి చూడకుండా, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రతి సామాజిక వర్గం నుంచి బలమైన అభ్యర్థులతో పాటు ప్రత్యామ్నాయ పేర్లను కూడా ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కుల ధ్రువీకరణ, ఎన్‌ఓసీ, పన్ను సర్టిఫికెట్లు అత్యంత కీలకమని సజ్జల పేర్కొన్నారు. సర్వర్ల సమస్యల నెపంతో ప్రతిపక్ష అభ్యర్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా తరువాయి 2లో..




